TGTEL/25/A1907

# అమృత్ తెలంగాణ

తెలుగు దిన పత్రిక

సంపుటి: 01 సంచిక : 174 ఎడిటర్ : సింగిడి అమృత్, తెలంగాణ సోమవారం.19.01.2026 పేజీలు : 8,

PUBLISHED FROM ADILABAD,NIRAML,MANCHIRAL,KOMARAMBHEEM, ASIFABADKARIMNAGAR,JAGITIYALA,PEDAPALLI,JAI SHANKA BHUPALLI, NIZAMABAD,KAMAREDDY,MEDCHEL,HYDERABAD

## మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా తలెత్తి నిలబడుతుంది : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: కమ్యూనిస్టు మిత్రులను స్ఫూర్తిగా తీసుకొని గత అసెంబ్లీ ఎన్నికల్లో పోరాడి.. పాశవికంగా వ్యవహరించిన ప్రభుత్వాలను పడగొట్టామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న పాశవిక శక్తులను ఓడించడానికి ప్రతిజ్ఞ చేయాల్సిన అవసరముందన్నారు. సీపీఐ శతాబ్ది ముగింపు ఉత్సవాలు ఖమ్మంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఎస్ఆర్‌బీజీఎన్ఆర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు రేవంత్‌రెడ్డితో పాటు పలువురు మంత్రులు, సీపీఐ అగ్రనేతలు హాజరయ్యారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సీపీఐ శ్రేణులతో ఖమ్మం నగరం ఎరుపెక్కింది.




ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. "కాంగ్రెస్, కమ్యూనిస్టు సోదరులు కొట్లాడితేనే దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది. దున్నేవాడిదే భూమి అని కమ్యూనిస్టు పార్టీ నినాదం ఇస్తే.. దానికి చట్టరూపం కల్పించింది కాంగ్రెస్ సర్కారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాంగ్రెస్ పార్టీ తీసుకొచ్చింది. రజాకార్లకు, నిజాంకు వ్యతిరేకంగా కమ్యూనిస్టులు పోరాడారు. ఆనాడు జరిగిన సాయుధ రైతాంగ పోరాటంలో 4 వేల మంది వీరులు అమరులయ్యారు. మతతత్వ శక్తులకు వ్యతిరేకంగా ఎర్రజెండా తలెత్తి నిలబడుతుంది. కమ్యూనిస్టుల కంచుకోట ఖమ్మంలో ఈ సభ జరగడం హర్షణీయం.

బ్రిటీషర్ల కంటే ఎక్కువ ప్రమాదం బీజేపీతోనే. బీజేపీ అంటే బ్రిటీష్ జనతా పార్టీ. విభజించు, పాలించు, పేదవాళ్లను అణగదొక్కాలని బ్రిటీషర్ల నుంచి వచ్చిన ఆలోచనతోనే ఇవాళ మనల్ని అణచివేయాలని చూస్తోంది. ఆనాడు కమ్యూనిస్టులు, కాంగ్రెస్ పార్టీ కలిసి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొస్తే.. ఇవాళ ఆ పథకాన్ని రద్దు చేశారు. నరేంద్ర మోదీ కార్పొరేట్ కంపెనీల చేతిలో కీలుబొమ్మగా మారి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచి.. మల్టీ నేషనల్ కంపెనీలకు మన హక్కులను తాకట్టు పెట్టే ప్రయత్నం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకం రద్దుతో మళ్లీ వలసలు మొదలవుతాయి. రాజ్యాంగాన్ని సమూలంగా మార్చడానికి, పేదల హక్కులు కొల్లగొట్టడానికి భాజపా 400 సీట్లు అడిగింది. కానీ, రాహుల్ గాంధీ, కమ్యూనిస్టులు ప్రజల దగ్గరకు వెళ్లి చెప్పడంతో.. 240 సీట్ల వద్దే ఆ పార్టీ ఆగింది. రాజ్యాంగాన్ని దెబ్బ తీసేందుకు మళ్లీ ఎస్ఐఆర్ తీసుకొచ్చారు. ఎస్ఐఆర్ ద్వారా పేదల ఓటు హక్కును కేంద్రం రద్దు చేస్తోంది" అని సీఎం ఆరోపించారు.

## కోల్ మైనింగ్ టెండర్లు అనుభవం ఉన్నవారికే: సీఎం రేవంత్‌రెడ్డి



హైదరాబాద్:అమృత్ తెలంగాణ: సింగరేణి టెండర్లలో తమ ప్రభుత్వంలో అవకతవకలకు తావు లేదని, కోల్ మైనింగ్ టెండర్లు అనుభవం ఉన్నవారికే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఖమ్మం జిల్లా మద్దులపల్లి సభలో ఆయన మాట్లాడుతూౌ తప్పుడు ప్రచారం చేయడం సరికాదన్నారు.

"మీకు మీకు ఉన్న పంచాయితీల్లోకి మమ్మల్ని లాగొద్దు. మా మంత్రులను బద్నాం చేసే ప్రయత్నం చేయొద్దు. ఇలాంటి కథనాల రాసే ముందు మమ్మల్ని వివరణ అడగాలి. మంత్రులపై అవాకులు చవాకులు పేలుతున్నారు. సింగరేణిలో బొగ్గంతా మాయమైందని కొన్ని పత్రికలు రాస్తున్నాయి. తప్పుడు ?ప్రచారాలతో అపోహలు సృష్టించొద్దు. మీడియాకు వివరాలు ఇచ్చేందుకు 24 గంటలు అందుబాటులో ఉంటాను" అని రేవంత్ చెప్పుకొచ్చారు."మా ప్రభుత్వంలో అవకతవకలకు తావులేదు. 100 రోజుల్లో సమ్మక్క,సారక్క పనులు పూర్తి చేశాం. గత ముఖ్యమంత్రి ఏకపాత్రాభినయం చేశాడు. మేమందరం సమన్వయంతో ప్రభుత్వాన్ని నడుపుతున్నాం. కోల్ మైనింగ్ టెండర్‌లో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉంది. ఖమ్మం జిల్లాలో 1130 గ్రామపంచాయతీలు ఉంటే 790 గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచింది. మున్సిపాలిటీ ఎన్నికల్లో కూడా కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాలి. అభిప్రాయ భేదాలను పక్కన పెట్టి అందరూ కలిసి పనిచేయాలి" అని రేవంత్ పిలుపునిచ్చారు.

## తప్పుడు వార్తా కథనాలతో మా మంత్రులను బద్నాం చేయొద్దు : సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, అమృత్ తెలంగాణ: సింగరేణిలో బొగ్గు స్కామ్ అని విలేకరులు వార్తలు రాస్తున్నారని, క్యాబినెట్ మంత్రులపై వార్తలు రాసేముందు ఒకసారి తన వివరణ కూడా తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ప్రభుత్వంపై కొంతమంది అసత్య ప్రచారం చేస్తూ, టెండర్ల గురించి అబద్ధాలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రత్యేక్షంగా, పరోక్షంగా కుంభకోణం జరిగిందని కొన్ని వార్తా పత్రికలు రాయడం పట్ల ఆక్షేపించారు. సింగరేణి బొగ్గు మాయమైందని అంటున్నారని ధ్వజమెత్తారు. ప్రజా ప్రభుత్వంలో అవకతవకలకు ఎలాంటి అవకాశం లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారం చేస్తూ మారీచుడు, శుక్రాచార్యుడు బలపడడానికి అవకాశం కల్పిస్తున్నారని అన్నారు. ఖమ్మం జిల్లాలోని ఏదులాపూర్ మున్సిపాలిటీలో నిర్వహించిన బహిరంగసభలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు ఏదులాపురం మున్సిపాలిటీలో రూ. 362 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు.



సింగరేణి కోల్ మైనింగ్ టెండర్‌ను అనుభవం ఉన్న కంపెనీకే కేటాయిస్తామని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. సింగరేణి టెండర్ విషయంలో అణాపైసా అవినీతికి కూడా ఆస్కారం లేదని తేల్చి చెప్పారు. ప్రభుత్వాన్ని ఎలాగైనా బద్నాం చేయాలని తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా ద్వారా అసత్యాలు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు.

మంత్రులపై తప్పుడు వార్తలు వస్తే నా మీద వచ్చినట్లే : తప్పుడు ప్రచారాల ద్వారా బీఆర్ఎస్ నేతలు బలపడేలా చేయొద్దని సీఎం రేవంత్ మీడియా యాజమాన్యాలకు సూచించారు. మీడియా వారి మధ్య గొడవలుంటే తలుపులు మూసుకొని కొట్టుకోవాలని అన్నారు. మీరు కొట్టుకుంటే కొట్టుకోండి తప్ప మా మంత్రులను బద్నాం చేయొద్దని కోరారు. మీడియాకు వివరణ ఇచ్చేందుకు తాను ఎప్పుడైనా సిద్ధంగా ఉంటానని తెలిపారు. తమ మంత్రులపై తప్పుడు వార్తలు వస్తే తన గౌరవానికి భంగం కలిగినట్లేనని చెప్పారు. మంత్రులందరూ సమన్వయంతో పని చేస్తున్నట్లు తెలిపారు.

భద్రాచలానికి రూ. 100 కోట్లు ఇస్తానని చెప్పి మాజీ సీఎం కేసీఆర్ ఏమీ ఇవ్వలేదు సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. తమ ప్రభుత్వంలో భద్రాచలంలో భూసేకరణ జరుగుతోందని తెలిపారు. భద్రాచలాన్ని అయోధ్యను తలపించేలా అద్భుతంగా పునఃర్మిస్తామన్నారు. త్వరలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపించి బీఆర్ఎస్‌ను బొందపెట్టాలని విమర్శించారు. 2023 నుంచి 2034 వరకు అధికారం కాంగ్రెస్‌దేనని జోస్యం చెప్పారు. పదేళ్లు ఇందిరమ్మ రాజ్యం, పేదల ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని అన్నారు. ఖమ్మం జిల్లాలో బీజేపీ ఆనవాళ్లు లేవని, బీజేపీని ఖమ్మంలోకి రాలేదని, ఆ జిల్లా ప్రజలు మొదటి నుంచి బీజేపీని నిషేధించారని సీఎం అన్నారు.


పేదవారికి ఇల్లు ఇచ్చే బాధ్యత మాదే : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఎవరికైనా డబల్ బెడ్‌రూమ్ ఇల్లు వచ్చిందా? అని సీఎం ప్రశ్నించారు. తాము అధికారంలోకి వచ్చాక 4.50 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చినట్లు తెలిపారు. పేదలకు ఇల్లు ఇచ్చే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వం చూసుకుంటుందని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పేదవాడిపై కుట్ర చేసి ఇళ్లు ఇవ్వకుండా అడ్డుకుందని నిప్పులు చెరిగారు. గత ప్రభుత్వం వారి మోచేతి నీళ్లు తాగాలి అన్నట్లుగా వ్యవహరించిందని ఘటుగా వ్యాఖ్యానించారు.

తన రాజకీయ ప్రయాణం మొదట ఖమ్మం జిల్లాలోనే మొదలు పెట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. 2007-08లో ఖమ్మం జిల్లా మధిరలోని కొన్ని గ్రామాల్లో టీడీపీ కార్యక్రమాలు నిర్వహించినట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టేవరకు ఖమ్మం జిల్లా ప్రజలు తనకు అండగా నిలబడ్డారని అన్నారు. గత ప్రభుత్వంలో రేషన్ కార్డు రావాలంటే ఉన్నవాళ్లలో ఎవరో చనిపోవాలనే పరిస్థితి ఉండేదని, కానీ ఇప్పుడు లక్షలాది రేషన్ కార్డులను పేదలకు అందించినట్లు తెలిపారు. ఇంకా రాష్ట్రంలో ఎవరికైనా రేషన్ కార్డు రాకపోతే జారీ చేస్తామన్నారు. సన్న బియ్యం అందించి పేదవాడి ఆకలి తీర్చాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.

ఆయన ఆశయాలను సాధించడమే : ఇవాళ నందమూరి తారక రామారావు వర్ధంతి అని ఆయన ఆశయాలను సాధించడమే ఘన నివాళి అని చెప్పారు. మదరాసీలుగా ఉన్న తెలుగువారికి ఎన్టీఆర్ ప్రత్యేక గుర్తింపు తెచ్చారని, రూ. 2 బియ్యంతో పేదోడికి తెల్లన్నం తినే అవకాశం కల్పించారని గుర్తుకుచేసుకున్నారు. ఎన్టీఆర్ స్ఫూర్తితో తామూ పేదోడికి సన్నబియ్యం ఇస్తున్నామన్నారు. తెలంగాణలో ఎన్టీఆర్ అభిమానులు, చంద్రబాబు సహచరులు ఉన్నారని తెలిపారు.

కేసీఆర్ టీడీపీపై కక్షగట్టారు : తెలంగాణలో టీడీపీ ఉండొద్దని కేసీఆర్ కక్షకట్టి ఆ పార్టీ నాయకత్వాన్ని దెబ్బతీశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌ను 100 మీటర్ల గొయ్యితీసి పాతిపెట్టడమే ఎన్టీఆర్‌కు నివాళి అని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు గద్దెలు దిగాలి, ఊళ్లలో బీఆర్ఎస్ గద్దెలు కూలాలని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీని భూస్థాపితం చేయడమే ఎన్టీఆర్‌కు మనం ఇచ్చే ఘన నివాళి అని పేర్కొన్నారు. రైతులకు 9 గంటల కరెంట్ ఇచ్చిన ఘనత వైఎస్ రాజశేఖర్‌రెడ్డిదే అని గుర్తు చేసుకున్నారు. ఇప్పుడు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ను పేద ప్రజలకు అందిస్తున్నట్లు చెప్పారు.

## హైదరాబాద్‌లో ట్రాఫిక్ పర్యవేక్షణకు యువ ఐపీఎస్ ఆఫీసర్లు




హైదరాబాద్:అమృత్ తెలంగాణ: గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ట్రాఫిక్ సమస్యల పరిష్కారం, శాంతిభద్రతల బలోపేతంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. ఇందులో భాగంగా, నగరవాసులు ఎదుర్కొంటున్న ట్రాఫిక్ కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపే లక్ష్యంతో పలువురు యువ ఐపీఎస్ అధికారులను కీలక స్థానాల్లో నియమించింది. ఈ బదిలీలపై తెలంగాణ డీజీపీ బి. శివధర్ రెడ్డి ఆదివారం మాట్లాడుతూ.. "నగర పాలనను మెరుగుపరచడం ప్రభుత్వ ప్రాధాన్యతలలో ఒకటి. అందులో భాగంగానే నగరవాసుల ట్రాఫిక్ సమస్యలకు దీర్ఘకాలిక, స్థిరమైన పరిష్కారాలు కనుగొనడమే లక్ష్యంగా ఈ బదిలీలు చేపట్టాం" అని తెలిపారు. క్షేత్రస్థాయిలో మంచి పనితీరు కనబరిచిన యువ, డైనమిక్ ఐపీఎస్ అధికారులకు ట్రాఫిక్ విభాగంలో కీలక బాధ్యతలు అప్పగించినట్లు ఆయన వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులను బలి తీసుకోవడం అత్యంత విషాదకరం : కవిత



హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: నిన్న జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు ఉపాధ్యాయులను బలి తీసుకోవడం అత్యంత విషాదకరం అని కవిత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. కోటి బీమా కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రకటన చేశారే తప్ప విధివిధానాలు ఖరారు చేయలేదని మండిపడ్డారు. 'ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు కష్టపడుతున్నారు వారికి ఉద్యోగ భద్రత లేదు.. సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు.. విధి వక్రించి వారికి ఏదైనా జరిగితే ఆ కుటుంబాలకు కనీస భద్రత లేదు ప్రభుత్వ ఉద్యోగులతో పాటు కేజీబీవీ టీచర్లు, ఇతర కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు రూ.కోటి బీమా సదుపాయం కల్పించాలి సూర్యాపేట జిల్లాలో జరిగిన ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన ప్రభుత్వ టీచర్‌తో పాటు కేజీబీవీ ఎస్ఓ కు రూ. కోటి బీమా అందజేయాలి.. ముఖ్యమంత్రి గారు వెంటనే స్పందించి రూ. కోటి బీమాపై ప్రకటన చేయాలి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కల్పన, గీతారెడ్డి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి.. ప్రమాదంలో గాయపడిన మిగతా ఇద్దరు టీచర్లు కోలుకొని క్షేమంగా బయటకు రావాలని ఆకాంక్షిస్తున్నాను' అని కవిత ఎక్స్ (ట్విట్టర్)లో పోస్ట్ చేశారు.

## మంత్రి భట్టి విక్రమార్క కీలక నిర్ణయం..

హైదరాబాద్ :అమృత్ తెలంగాణ: తనపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కీలక నిర్ణయం తీసుకున్నారు. నైనీ కోల్ బ్లాక్ మైనింగ్ టెండర్‌ను రద్దు చేయాలని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ యాజమాన్యాన్ని ఆదేశించినట్లు ఆదివారం ప్రకటించారు. ప్రభుత్వ రంగ సంస్థలకు కేంద్రం నిర్దేశించిన నిబంధనల ప్రకారమే కొత్తగా టెండర్లు పిలవాలని స్పష్టం చేశారు. ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడారు. నైనీ కోల్ బ్లాక్ టెండర్ ప్రక్రియలో తన పాత్ర ఉందంటూ ఒక తెలుగు టీవీ ఛానెల్, పత్రికలో వచ్చిన కథనాలను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే ఇలాంటి కట్టుకథలు ప్రచురించారని ఆరోపించారు. ఇంకా ఎవరూ పాల్గొనని టెండర్ విషయంలో తమను ఎలా నిందిస్తారని కంపెనీ యాజమాన్యం తన దృష్టికి తెచ్చిందని వివరించారు. టెండర్ నిబంధనలను రూపొందించేది సింగరేణి యాజమాన్యమే తప్ప మంత్రి కాదన్న కనీస అవగాహన కూడా లేకుండా కథనాలు రాశారని విమర్శించారు.




కాగా, ఒడిశాలోని నైనీ బొగ్గు గనిని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ దాదాపు దశాబ్దం క్రితం సింగరేణికి కేటాయించింది. గతేడాది ఏప్రిల్‌లో ఈ గనిలో బొగ్గు ఉత్పత్తిని భట్టి విక్రమార్క ప్రారంభించారు. సింగరేణి చరిత్రలో తెలంగాణ వెలుపల ఉత్పత్తి ప్రారంభించిన తొలి గని ఇదే కావడం గమనార్హం.

# నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాల నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.






ఎన్టీఆర్ స్టేడియంలో ఉత్సాహ నిర్వహణ ఏర్పాటను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్



అమృత్ తెలంగాణ నిర్మల్ ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. రేపటి నుంచి 23వ తేదీ వరకు ఐదు రోజులపాటు ఎన్టీఆర్ మినీ స్టేడియంలో నిర్మల్ ఉత్సవాలను నిర్వహిస్తున్నందున, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదివారం ఎన్టీఆర్ మినీ స్టేడియంలో ఏర్పాట్లను పరిశీలించారు. ఏర్పాట్ల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రధాన వేదిక, సంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనల వేదిక, స్టాల్స్, మరుగుదొడ్లు, సెల్ఫీ పాయింట్స్, పార్కింగ్, చిన్నపిల్లల ఆట విడుపు ప్రదేశం, ఎల్ఈడి తెరలు ఏర్పాటు చేసే ప్రదేశాలను పరిశీలించారు. అధికారులకు ముఖ్యమైన సూచనలు చేశారు. నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి హాజరయ్యే సందర్శకులకు, విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. సరిపడినన్ని కుర్చీలు, సరైన మరుగుదొడ్లు, పారిశుద్ధ్యం, త్రాగునీరు, లైటింగ్ వంటి వసతులు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అన్నారు. పరిసర ప్రాంతాల్లో ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని వివరించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సంస్కృతిక వారసత్వం ఉ ట్టిపడేలా విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని తెలిపారు. ఈ ఏర్పాట్ల పరిశీలనలో ఆర్డిఓ రత్నకళ్యాణి, డీఈవో భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, డిఆర్డిఓ విజయలక్ష్మి, జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, హార్టికల్చర్ అధికారి రమణ, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాకారుల ప్రతిభకు ఆదిలాబాద్ వేదిక: జిల్లా కలెక్టర్ రాజర్షి షా

## ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో అట్టహాసంగా ప్రారంభమైన సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు:



జిల్లా కలెక్టర్ రాజర్షి షా కు స్వాగతం పలుకుతున్న దృశ్యం




చిన్నారులు నృత్యం చేస్తున్న దృశ్యం




సమావేశంలో మాట్లాడుతున్న ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా

అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి జిల్లాలో ప్రతిభావంతులైన క్రీడాకారులకు కొదవలేదని, వారికి సరైన ప్రోత్సాహం అందిస్తే జాతీయ స్థాయిలో రాణిస్తారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జఆదివారం స్థానిక ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో ఏర్పాటు చేసిన 11వ తెలంగాణ రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల ప్రారంభోత్సవంలో అదిలాబాద్ పార్లమెంటు సభ్యులు గోడం నగేష్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. ముందుగా ముఖ్య అతిథులు స్టేడియంలో క్రీడా జెండాను ఆవిష్కరించారు. అనంతరం క్రీడా స్ఫూర్తికి చిహ్నమైన క్రీడాజ్యోతిని వెలిగించి, పోటీలను అధికారికంగా ప్రారంభించారు. 33 జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారుల గౌరవ వందనాన్ని అతిథులు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు ఓటమికి కుంగిపోకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. క్రీడాకారుల సౌకర్యార్థం స్టేడియంలో గతంలో ఉన్న వసతుల లేమిని గుర్తించి, తన వంతుగా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించినట్లు తెలిపారు. మెరుగైన వసతులు ఉన్నప్పుడే క్రీడాకారులు ఏకాగ్రతతో ప్రాక్టీస్ చేసి పథకాలు సాధించగలరని ఆయన ఆకాంక్షించారు. రాష్ట్ర స్థాయిలోనే కాకుండా, జాతీయ స్థాయిలో కూడా రాణించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులను కోరారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ, క్రీడలు శారీరక దృఢత్వానికే కాకుండా మానసిక ఉల్లాసానికి ఎంతో తోడ్పడతాయని తెలిపారు. 33 జిల్లాల నుండి తరలివచ్చిన విద్యార్థులకు ఆదిలాబాద్ వేదిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని, క్రీడాకారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. విద్యార్థులు క్రీడా స్ఫూర్తితో పోటీ పడాలని సూచించారు.

ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులలో అద్భుతమైన ప్రతిభ దాగి ఉందని, ఇలాంటి రాష్ట్ర స్థాయి పోటీలు వారి నైపుణ్యాన్ని నిరూపించుకోవడానికి గొప్ప వేదికలని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు, క్రీడాకారుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, ప్రతిభ గల విద్యార్థులకు అండగా ఉ ంటామని హామీ ఇచ్చారు. క్రీడలు కేవలం గెలుపోటములకు మాత్రమే పరిమితం కాదని, అవి విద్యార్థులలో క్రమశిక్షణ, పట్టుదల, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. వివిధ జిల్లాల నుండి వచ్చిన విద్యార్థులు ఇక్కడ స్నేహపూర్వక వాతావరణంలో పోటీ పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివైఎస్ఓ శ్రీనివాస్, వివిధ జిల్లాల అధికారులు, ప్రజా ప్రతినిధులు, క్రీడా సంఘాల నాయకులు, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# అంధత్వ నిర్మూలనకు కృషి

ముధోల్ :అమృత్ తెలంగాణ: అంధత్వ నిర్మూలనకు తమ వంతు కృషి చేస్తామని సర్పంచ్ రావుల లావణ్య శ్రీనివాస్ అన్నారు.ముధోల్ మండలంలోని ఆష్ట గ్రామంలో బోస్లే గోపాలరావు పటేల్ కంటిదవాఖన ముధోల్ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి సర్వే నిర్వహించి కంటి సమస్యలతో బాధపడుతున్న రోగులను వైద్యులు గుర్తించారు. వృద్ధులకు ప్రత్యేక హెూం కేర్ సర్వీస్ ద్వారా కంటి పరీక్షలు నిర్వహించి,అవసరమైన వారికి కంటి ఆపరేషన్ల నిమిత్తం వైద్య కేంద్రానికి తరలించే ఏర్పాట్లు చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడారు. కంటి దవాఖానా వారు ఉచితంగా రోగులకు వైద్య సేవలు అందించడం అభినందనీయం అన్నారు. ప్రతి ఒక్కరు కంటి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ సావిత్రి కోటయ్య , నాయకులు అనిల్,చిన్న ముత్యం, ఆసుపత్రి సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గొల్లమడలో ముగిసిన వాలీబాల్ పోటీలు

## పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేసిన సర్పంచ్ వసంత లస్మయ్య



వాలీబాల్ విజేతలకు బహుమతులు అందజేస్తున్న సర్పంచ్

నిర్మల్ జిల్లా నర్సాపూర్ జి జనవరి 18 అమృత్ తెలంగాణ నర్సాపూర్ జి మండలం లోని గొల్లమాడ గ్రామంలో సర్పంచ్ వసంత- లస్మయ్య ఆధ్వర్యంలో మొట్ట మొదటి సారిగా వాలీబాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ఏడు జట్లు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఉత్తమ ప్రతిభ కనబరిచిన బట్టి వికాస్ జట్టు సభ్యులు మొదటి విజేతగా(రూ.5000), రన్నరప్ గా కాపల్లి సంజు జట్టు (రూ. 3000) సభ్యులు నిలిచారు. ఈ సందర్భంగా సర్పంచ్ వసంత లస్మయ్య మాట్లాడుతూ చదువుతోపాటు క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలని, క్రీడలు శారీరిక దారుణ్యానికి, మానసిక ఆరోగ్య పరిరక్షణకు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బట్టి భూమన్న, సలీం,నాకిడి రమేష్,సంజు, శ్రీనివాస్,దన్గరి రెడ్డి,ప్రవీణ్, గ్రామ పెద్దలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

# నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి భవనల మంజూరు

## నిధుల ప్రొసీడింగ్ కాపీలు అందజేసిన ముధోల్ మాజీ ఎమ్మెల్యే జి.విఠల్ రెడ్డి



సోవులి గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాల మంజూరు నిధుల ప్రొసిడింగ్ కాపీని సర్పంచ్ కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి



మార్లగొండ నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాల మంజూరు ప్రొసిడింగ్ కాపీని సర్పంచ్ కు అందజేస్తున్న మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి,

నిర్మల్ జిల్లా కుబీర్ జనవరి 18 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని పాత సోవులి, నూతన గ్రామపంచాయతీ అంగన్వాడి భవనాలకు 32 లక్షలు మార్లగొండ, గ్రామాలకు నూతన గ్రామపంచాయతీ భవనలకు 20 లక్షలు మార్లగోశిడ గ్రామం అనుబంధ గ్రామమైన కీరు నాయక్ తండాకు అంగన్వాడి భవననికి 12 లక్షలు మొత్తం 32 లక్షల రూపాయలు. నిధులు మంజూరు ప్రొసిడింగ్ కాపీలను అందజేసిన మాజీ ఎమ్మెల్యే విట్టల్ రెడ్డి, ఆయన మాట్లాడుతూ ఇంద్రమ్మ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా ప్రతి గ్రామపంచాయతీలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయాలను అంగన్వాడి మహిళా సంఘాల భవనాల నిర్మాణానికి తోడ్పాటు అందిస్తుందని ముఖ్యమంత్రి ఇన్చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు, సహకారంతో నిధులను తెస్తూ గ్రామాల అభివృద్ధికి ఎల్లప్పుడు ముందుంటనాని తెలిపారు ఈ కార్యక్రమంలో కుబేర్ మార్కెట్ కమిటీ చైర్మన్ గోనేలు కళ్యాణ్, గ్రామ సర్పంచ్లు సాయి, రాథోడ్ శ్యామ్ రావు ఏఎంసీ పాల్గొన్నారు డైరెక్టర్ రాథోడ్ అరుణ్, శివరాం నాయక్, చోహన్ నాగరావు, ఆడే కృష్ణ, జాదవ్ అంజేష్, చౌహన్ బహు రావు, రాథోడ్ఉదల్, పింటూ, చౌహన్ విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్గాంలో ముగిసిన క్రికెట్ పోటీలు

## విజేతలకు బహుమతులు అందజేసిన ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్...



విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే రామారావు పటేల్



విజేతలతో ఎమ్మెల్యే రామారావు పటేల్

నిర్మల్ జిల్లా కుబీర్ జనవరి 18 అమృత్ తెలంగాణ కుబీర్ మండలంలోని బెల్గాం గ్రామంలో సింధే దాజీ రావు, జ్ఞాపకార్థంతో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందిన ఆటగాళ్లకు ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్లి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యువత క్రీడల వైపు మరింత ఆసక్తి చూపడం ఆరోగ్యకరని , యువత సమాజానికి ఎంతో అవసరమని తెలిపారు. క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విజేతలైన ఆటగాళ్లను ఎమ్మెల్యే గారు అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.

# చించాలలో మొబైల్ సిగ్నల్ కొరకు రాస్తారోకో



ముధోల్ : అమృత్ తెలంగాణ: ముధోల్ మండలంలోని చించాల గ్రామంలో మొబైల్ ఫోన్లకు సిగ్నల్ రాక పోవడాన్ని నిరసిస్తూ గ్రామస్తులు, వినియోగదారులు ఆదివారం రాస్తారోకో నిర్వహించారు. స్థానిక చించాల –ఎడ్ బిడ్ రోడ్డుపై కొంతసేపు ఆందోళన చేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో ఎయిర్ టెల్, జియో, ఐడియా, బిఎస్ఎన్ఎల్ మొబైల్ ఫోన్లకు నెట్వర్క్ రాకపోవడంతో ఇబ్బంది ఎదుర్కొంటున్నామని వినియోగదారులు తెలిపారు. వందలాదిమంది వినియోగదారులు డబ్బులు పెట్టి మొబైల్ రీఛార్జ్ చేసుకున్నప్పటికీ నెట్వర్క్ రాకపోవడంతో నష్టపోతున్నామని వారు పేర్కొన్నారు. తక్షణమే ఆయా కంపెనీ వారు స్పందించి నెట్వర్క్ సమస్యను తీర్చాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దొడ్డి కింది సర్వేష్, ఉపసర్పంచ్ పీసర సాయినాథ్ గౌడ్, యూత్ సభ్యులు, గ్రామస్తులు, వినియోగదారులు, పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతే లక్ష్యంగా కొనసాగుతున్న 'అరైవ్ అలైవ్ కార్యక్రమం

నాల్గవ రోజు ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం

(బ్లాక్ స్పాట్స్)ప్రమాద ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులతో సమావేశాలు

రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తే ప్రాణాలు సురక్షితం

జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల






అమృత్ తెలంగాణ నిర్మల్ ప్రతినిధి రాష్ట్ర వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల నివారణ లక్ష్యంగా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైమ రోడ్ సేఫ్టీ కార్యక్రమంలో భాగంగా, నేడు జిల్లా వ్యాప్తంగా కార్యక్రమం నాల్గవ రోజు సందర్భంగా ప్రమాదకర ప్రాంతాల అవగాహన దినం (బ్లాక్ స్పాట్స్) గా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది జిల్లాలోని గుర్తించబడిన ప్రమాదకర రహదారి ప్రాంతాల్లో బాధిత కుటుంబాలు, ప్రయాణికులు, స్థానిక ప్రజలతో సమావేశాలు నిర్వహించి, ప్రమాదాలకు కారణాలు, జాగ్రత్తలు, తీసుకోవాల్సిన భద్రతా చర్యలపై అవగాహన కల్పించారు. హెల్మెట్ తప్పనిసరిగా ధరించడం, సీట్‌బెల్ట్ వాడకం, మద్యం సేవించి వాహనం నడపకూడదని, అధిక వేగం ప్రమాదాలకు ప్రధాన కారణమని ప్రజలకు వివరించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా అనేక ప్రాణాలను కాపాడవచ్చని తెలియజేశారు. బ్లాక్ స్పాట్స్ వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, రోడ్డు మలుపులు, గుంతలు, సిగ్నల్ లేని ప్రాంతాలపై సంబంధిత శాఖలకు సూచనలు పంపడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# తాంసి బస్టాండ్ వద్ద అండర్ బ్రిడ్జ్ కారణంగా పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్

ట్రాఫిక్ డైవర్షన్ అమలు.

టూ వీలర్స్, త్రీ వీలర్స్, ఫోర్ వీలర్స్ మహాలక్ష్మి వాడ మీదుగా నెహ్రూ చౌక్, మార్కెట్ యార్డ్ చేరుకోవాలి.

భారీ వాహనాలు బస్సులు,లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా,

ఆర్టీవో ఆఫీస్, జైలు మీదుగా తాంసీ ప్రధాన రోడ్డుకు చేరుకోవాలి.

ఆరు నెలలపాటు ట్రాఫిక్ డైవర్షన్ కొనసాగుతుంది.

ట్రాఫిక్ సిఐ బి ప్రణయ్ కుమార్



అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ ప్రతినిధి పట్టణంలోని తాంసి బస్టాండ్ వద్ద గల రైల్వే అండర్ బ్రిడ్జి పనులు ప్రారంభమైన సందర్భంగా పట్టణం లోని మహాలక్ష్మి వాడ, నెహ్రూ చౌక్ ప్రజలు అండర్ బ్రిడ్జి నిర్మాణం కొనసాగుతున్న వేళ ట్రాఫిక్ డైవర్షన్ను పాటించాలని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి ప్రణయ్ కుమార్ తెలిపారు. ట్రాఫిక్ డైవర్షన్ అమలులో ఉంటుందని, ఆరు నెలల పాటు ఈ నిర్మాణం కొనసాగుతుండగా ఆంక్షలు అమల్లో ఉంటాయని తెలిపారు. భారీ వాహనాలు అనగా బస్సులు, లారీలు, ట్రక్కులు స్థానిక కలెక్టర్ చౌరస్తా, ఆర్టీవో కార్యాలయం, జైలు రోడ్డు మీదుగా తాంసి ప్రధాన రహదారికి చేరుకోవాలని అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు కార్లు మహాలక్ష్మి వాడ లో గల అండర్ బ్రిడ్జి నుండి అటువైపు దారికి చేరుకోవాలని సూచించారు. అదేవిధంగా తాంసి రహదారి నుండి పట్టణానికి చేరుకునే వాహనాలకు ఇదే నిబంధనలు వర్తిస్తాయని తెలిపారు. ప్రజలందరూ పోలీసులు సూచించిన డైవర్షన్ను కచ్చితంగా పాటించాలని రోడ్డు ప్రమాదాలను అరికట్టడానికి సహకరించాలని తెలిపారు.

# బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సహకారంతో మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యండి సద్దాం

అమృత్ తెలంగాణ ఇచ్చోడ న్యూస్ నేరడిగొండ మండల కేంద్రంలోని క్యాంప్ కార్యాలయంలో బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ సహకారంతో మంజూరైన గుడిహత్నూర్ మండలం లోని సీతగొంది గ్రామానికి చెందిన లబ్ధిదారులు భగత్ రూ.40000/- ల ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కును లబ్ధిదారునికి అందించిన కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు యండి సద్దాం ఆయనతో పాటు నాయకులు విజయ్, నరేష్, ఖాజా భాయ్ తదితరులు ఉన్నారు



# కబడ్డీ టౌర్నమెంట్ బహుమతులు అందించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

కబడ్డీ ఆడిన ఎమ్మెల్యే

క్రీడల్లో యువకుల నైపుణ్యం చూపించాలి

ప్రతీ గ్రామాల్లో క్రీడా ప్రాంగణాలు నిర్మించిన ఘనత కేసీఆర్ ది

గిరిజన గ్రామాల్లో యువకులు క్రీడలకు చూపిస్తున్న శ్రద్ధకు అభినందనలు





కబడ్డీ ఆడుతున్న శాసనసభ్యులు అనిల్ జాదవ్

అమృత్ తెలంగాణ ఇచ్చోడా న్యూస్ : గుడి హత్నూర్ మండలంలోని ముత్నూర్ తండా గ్రామంలో ప్రతీ ఏటా నిర్వహించే సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించే కబడ్డీ టౌర్నమెంట్ ను బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయి బహుమతులు ప్రధానం చేస్తారూ. ఈ సందర్భంగా గ్రామస్తులు ఎమ్మెల్యే కి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ.. యువకులు విద్య సంస్థల సెలవుల దినాల్లో క్రీడలపై మొగ్గ చూపాలని, క్రీడలతో ఆరోగ్య భాగాలు మరియు మానసిక అభివృద్ధి కూడా ఉంటుందన్నారు. ప్రతీ సంవత్సరం యువకుల ఆహ్వానం మేరకు ఈయొక్క కబడ్డీ టౌర్నమెంట్ కు రావడం జరుగుతుందని అన్నారు, ఈ పోటీల్లో గెలుపొందిన జట్లకు బహుమతులు అందించారు గత ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వంలో యువకులు క్రీడల్లో రాణించాలని వారి కొరకు ప్రతీ గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ జెండా ఎగురవేయాలి అటెండర్ కాలనీ ఈ పర్యటించిన ఎమ్మెల్యే పాయల్ శంకర్





సమావేశంలో మాట్లాడుతున్న శాసనసభ్యులు పాయల్ శంకర్

అమృత్ తెలంగాణ అదిలాబాద్ న్యూస్ అదిలాబాద్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఎమ్మెల్యే పాయల్ శంకర్ తెలిపారు ఆదివారం పట్టణంలోని అటెండర్ కాలనీ వాసుల విన్నపం మేరకు కాలనిలో పర్యటించారు కాలనీకి వచ్చిన ఎమ్మెల్యేకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం హనుమాన్ ఆలయంలో పూజా.కార్యక్రమాలు నిర్వహించి వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ తరఫున ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు అనంతరం కాలనీ ఏర్పాటుచేసిన సమావేశంలో పలువురు కాలనీవాసులు వారి ఇబ్బందులను వారి సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు వాటి పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలనీవాసులకు హామీ ఇచ్చారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ అటెండర్ కాలనీ ఏర్పాటు చేసి 26 ఏళ్ళు అవుతుందన్నారు సరైన లేవట్లేని కారణంగా వర్షాకాలంలో పరిస్థితి దారుణంగా ఉంటుందన్నారు వాటి పరిష్కారం కోసం ఇప్పటికే కొన్ని పనులు మంజూరు చేశామని టెండర్ ప్రక్రియ పూర్తి చేసి పనులను ప్రారంభించడం జరుగుతుందన్నారు అందరి సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత ఎక్కడ ఏ అవకాశం వచ్చినా ఆదిలాబాద్ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు ఇప్పటికే కేంద్ర ప్రభుత్వాన్నిధులు 300 కోట్లు అమృత్ పథకం కింద పనులు జరుగుతున్నాయి అన్నారు మరో 600 కోట్ల రూపాయల ప్రతిపాదనను పంపించడం జరిగిందన్నారు మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ తరఫున పోటీ చేసే అభ్యర్థులను ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.. కార్యక్రమంలో బిజెపి నాయకులు ధోని జ్యోతి అజయ్ గంగాధర్ చారి రాజు శివ తదితరులు పాల్గొన్నారు

# జగిత్యాల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం.



జగిత్యాల అమృత్ తెలంగాణ జనవరి 18:జగిత్యాల అఖిల బ్రాహ్మణ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం విద్యానగర్లోని ఎడ్ల అంగడి సీతారామాంజనేయ స్వామి ఆలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన గ్రామపంచాయతీ ఎన్నికల్లో తంగూరి గ్రామ సర్పంచ్ గా ఎన్నికైన అర్షకోట రాజగోపాలరావుకు వేద ఆశీర్వచనం చేసి స్వామివారి శేష వస్త్రంతో సత్కరించారు. ఈ సందర్భంగా బ్రాహ్మణులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని ,ఆర్థికంగా వెనుకబడిన సాటి బ్రాహ్మణులకు ఇదోదికంగా సహాయం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అర్హులైన బ్రాహ్మణులకు అందేలాగా కృషి చేయాలని, జిల్లావ్యాప్తంగా బ్రాహ్మణుల సమగ్ర సర్వే నిర్వహించాలని, తీర్మానించారు. జిల్లాస్థాయిలో బ్రాహ్మణుల ఆత్మీయ సమ్మేళనం త్వరలోనిర్ణయించడానికి తీర్మానించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల, పొలాస, ధర్మపురి, రాయికల్ పలు గ్రామాల నుండి బ్రాహ్మణ ప్రతినిధులు తోపాటు అఖిల బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు ఉమాకాంత్ శర్మ, గాయత్రి సేవా సమితి బాధ్యులు కొలిచాల రవీందర్, నారాయణ ,మర్రిపల్లి కొండలరావు, గోవర్ధన్, మేడిపల్లి శ్రీనివాస్ శర్మ, కొత్తపల్లి శ్రీనివాస్ శర్మ, గణపతి శర్మ, రఘుపతి శర్మ, భారవి శర్మ, సుబ్రహ్మణ్యం, శేష శర్మ, తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద 3.83కోట్ల రోడ్డునిర్మాణ పనులు పరిశీలన



రోడ్డున పరిశీలిస్తున్న బిజెపి నాయకులు

ఇబ్రహీంపట్నం అమృత్ తెలంగాణ :జనవరి 18 నిజామాబాదు ఎంపీ ధర్మపురి అరవింద్ ఆదేశాల మేరకు రోడ్డు నిర్మాణం పనుల పరిశీలించిన మండల బీజేపీ అధ్యక్షులు బాయి లింగారెడ్డి, ఇబ్రహీంపట్నం నుండి ఫకీర్ కొండాపూర్ వరకు ప్రధాన మంత్రి గ్రామీణ సడాకయోజన కింద విడుదల ఐనా 3.83 కోట్ల నిధులతో జరుగుతున్న రోడ్డు పనులు రెండు నెలలో అందు బాటులోకి వస్తుందని ఈ రోడ్డు వేయడం ద్వారా యామపూర్ ఫకీర్ కొండాపూర్ గ్రామలలు రవాణా భారం తాగుతుందని ప్రధాన మంత్రి గ్రామీణ షడక్ యోజన లో గ్రామలనుండి మండల కేంద్రనికి వెళ్లడానికి సులభం తరం అవుతుందని అధికారులు పనులు వేగవంతశీ గా జరిగే విదంగా చూసుకోవాలని ఇబ్రహీంపట్నం నుండి కోమటి కొండాపూర్ వరకు కూడా రోడ్డు ను ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం లో పెట్టాలని ఎంపీ గారిని కొరమని ఎంపీ సానుకూలంగా స్పందచరని అన్నారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శులు సుంచు రణధీర్, పంతంగి వెంకటేష్ యాదవ్, జిల్లా నాయకులు తిగేలా శ్రీధర్ రెడ్డి, మండల నాయకులు పుస్తెశీ రాజారెడ్డి, పుస్తెమ్ మహేందర్, కిరణ్,ముద్దశీ నరసింహరెడ్డి, రైతులు పాలొగొన్నారు.

# ప్లాస్టిక్ వాడితే బారి జరిమానా!కోరుట్ల మున్సిపల్ కమిషనర్.



కోరుట్ల అమృత్ తెలంగాణ జనవరి18: మున్సిపల్ కమీషనర్ రవీందర్ ఆదేశాల మేరకు, పట్టణంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకంపై అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. చికెన్ సెంటర్లు, కిరాణా దుకాణాలు, టిఫిన్ సెంటర్లలో ప్లాస్టిక్ ను స్వాధీనం చేసుకుని, 4600 రూపాయల జరిమానాలు విధించారు. బట్ట సంచుల వాడకంపై అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేయని వారికి ఫీజు వసూలు చేశారు. ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని, లేనియెడల దుకాణాలు సీజ్ చేస్తామని కమీషనర్ హెచ్చరించారు. చెత్తను తడి, పొడి, హానికరక చెత్తగా వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని, లేనిచో ఎాఔవీ-2019 చట్టం ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# సేవ వర్సెస్ స్వార్థం.. 44 వార్డు ఆసక్తికరం!

## ఫిరోజ్ ఖాన్, సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్ట్ (9640466464)

ఆదిలాబాద్ రాజకీయ చదరంగంలో ఇప్పుడు ఎవరూ ఊహించని తికమక మొదలైంది. ఓటరు నాడి పట్టుకోవడం హేమాహేమీలకు సైతం అగ్ని పరీక్షగా మారింది. బీసీ జనరల్ రిజర్వేషన్ అనే అస్త్రం పాత కోటలు కూలుస్తుందా లేక కొత్త రక్తాన్ని సింహాసనంపై కూర్చోబెడుతుందా అన్న ఉత్కంఠ మధ్య, వీధులు రాజకీయ వేడితో రగిలిపోతున్నాయి. ఒకవైపు సేవ అనే కవచంతో నిజాం, వ్యూహంతో రోహిత్, జోష్ తో సలీం తలపడుతుంటే, తాజా మాజీల రాజకీయ ఉనికి ఇప్పుడు ప్రశ్నార్థకమైంది. 44 వార్డు లో కలవని వాసులు స్వార్థానికి చరమగీతం పాడుతూ నిస్వార్థ సేవకు పట్టం కడతారా అన్నదేహాౌఅసలైన ప్రశ్న.



రిజర్వేషన్ల మలుపు..ఓటర్ల లెక్క ఇదే!

44వ వార్డు సామాజిక ముఖచిత్రం ఇప్పుడు పూర్తిస్థాయిలో లెక్కలతో రగిలిపోతోంది. ఇక్కడి మొత్తం ఓటర్లలో మైనారిటీలు సుమారు 45% ఉండగా, బీసీ సామాజిక వర్గం 30% బలంతో నిర్ణయాత్మక శక్తిగా మారింది. గతంలో ఓట్లు చీలిపోయినా, ఇప్పుడు బీసీ జనరల్ రిజర్వేషన్ రావడంతో వెనుకబడిన వర్గాల ఓటు బ్యాంకు ఏకీకృతం అయ్యే అవకాశం కనిపిస్తోంది. 2020 ఎన్నికల్లో కేవలం స్వల్ప ఓట్ల తేడాతో ఫలితం తారుమారైన చరిత్రను గుర్తున్న ఓటర్లు, ఈసారి ప్రతి ఓటును వజ్రంలా భావిస్తున్నారు. శాతాల లెక్కలు ఎవరికి అనుకూలంగా ఉన్నా, అంతిమంగా పోలింగ్ కేంద్రం వద్ద పడే ముద్ర ఎవరి జాతకాన్ని మారుస్తుందో వేచి చూడాలి.

నిజాం ఉద్దీన్ నిశ్శబ్ద విప్లవం:

రాజకీయాల కంటే ప్రజల కడుపు నింపే 'రోటీ బ్యాంక్ల ద్వారా నిజాం ఉ ద్దీన్.నిశ్శబ్ద విప్లవాన్ని సృష్టించారు. లాక్‌డౌన్ సమయంలో ప్రభుత్వం కూడా చేరుకోలేని గడపలకు తన సొంత ఖర్చులతో నిత్యావసరాలు అందించిన తీరు, ఓటర్ల మనస్సులో ఆయనపై ఒక రకమైన 'నైతిక సానుభూతి'ని పెంచింది. రాజకీయాల్లో 80% మంది స్వార్థం కోసం వస్తుంటే, నిజాం మాత్రం తన సేవ ద్వారా 100% విశ్వసనీయతను సంపాదించుకున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈసారి ఆయన బరిలో నిలబడితే, అది కేవలం ఓట్ల కోసం చేసే రాజకీయంగా కాకుండా ప్రజలకు చేసిన సేవకు దక్కే ప్రతిఫలంగా మారుతుంది.

మజ్లిస్ పతంగు ఎగిరేనా?

ఎంఐఎం తరపున బరిలో ఉన్న రోహిత్, రాజకీయ చదరంగంలో ఆరితేరిన వ్యూహకర్తగా పేరు తెచ్చుకున్నారు. ఉస్మాన్ నగర్, డాల్డా కంపెనీ ఏరియాల్లో ఉన్న 35% మైనారిటీ ఓట్లు తన వైపు తిప్పుకోవడానికి ఆయన క్షేత్రస్థాయిలో బలమైన కేడర్‌ను నిర్మించుకున్నారు. ప్రతి గడపను తడుతూ, పార్టీ సిద్ధాంతాలను ప్రజల భాషలోకి తీసుకెళ్లడంలో ఆయన విజయం సాధించారని చెప్పవచ్చు. గత ఎన్నికల్లో మజ్లిస్ కోల్పోయిన పట్టును తిరిగి సంపాదించుకోవడానికి రోహిత్ చేస్తున్న ప్రయత్నాలు ప్రత్యర్థులకు నిద్రలేని రాత్రులు మిగిలిస్తున్నాయి.

సలీం నవజోష్.. యువ రక్తం:

యువతలో ఉన్న 15% కొత్త ఓటర్లను తన వైపు తిప్పుకోవడంలో సక్సెస్ అయ్యారు. టికెట్ దక్కకపోయినా స్వతంత్రంగా బరిలో దిగుతానన్న ఆయన ధీమా,హాౌయువతకు ఉద్యోగ అవకాశాలు, వార్డులో మౌలిక సదుపాయాల కల్పన వంటి హామీలతో సలీం దూసుకుపోతున్నారు. అనుభవజ్ఞులైన నేతల మధ్య సలీం లాంటి యువకుడు ఎంతవరకు నిలబడగలరనే సందేహం ఉన్నా, ఆయనకున్న మాస్ ఫాలోయింగ్ మాత్రం ఎవరూ తక్కువ అంచనా వేయలేరు. సలీం ఇచ్చే పోటీ వల్లహాౌఎవరికి మేలు జరుగుతుందోనని రాజకీయ పండితులు లెక్కలు వేస్తున్నారు.

తాజా మాజీల అవకాశవాదం:

గత ఎన్నికల్లో స్వతంత్రంగా గెలిచిన, తాజా మాజీల రాజకీయ ప్రయాణం ఇప్పుడు తీవ్ర విమర్శలకు గురవుతోంది. గెలిచినప్పుడు ఒక పార్టీ, అధికారంలో ఉ న్నప్పుడు మరో పార్టీ అన్నట్లుగా సాగుతున్న వీరి వైఖరిని ఓటర్లు 'అవకాశవాదం'గా ముద్రవేస్తున్నారు. అభివృద్ధి కంటే వ్యక్తిగత ప్రయోజనాలకే ప్రాధాన్యత ఇచ్చారన్న ఆరోపణలు 70% ఓటర్లలో అసంతృప్తిని రేకెత్తిస్తున్నాయి.హాౌపాత ఓటు బ్యాంకును కాపాడుకోవడం వీరికి అసాధ్యంగా కనిపిస్తోంది.44వ వార్డులోహాౌగత పదేళ్లలో ఏ అభ్యర్థి కూడా 150 కంటే ఎక్కువ ఓట్ల మెజారిటీని సాధించలేకపోయారు. దీన్ని బట్టి ఇక్కడ ప్రతి ఓటూ ఎంత కీలకమో అర్థం చేసుకోవచ్చు.

# "అరైవ్ అలైవ్ పేరుతో అవగాహన కార్యక్రమాలు.

మోతాదుకు మించి ఆటోలో ప్రయాణిస్తున్న 12 ఆటోలు సీజ్, ఐదు కేసులు నమోదు.

వాహన నిబంధనలు పాటించకుండా ఆటోలలో 10, 11 మందితో ఆటోలో ప్రయాణాలు.

వాహన నియమ నిబంధనలు పాటించండి, ప్రమాదాలను అరికట్టండి, ప్రాణనష్టాన్ని తగ్గించండి అని సూచన.

టూ టౌన్ పరిధిలో ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం మరియు నిబంధన అతిక్రమించిన పలు ఆటోలు సీస్.

టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు






అమృత్ తెలంగాణ ఆదిలాబాద్ న్యూస్ : ఆదిలాబాద్ పట్టణంలోని మహాలక్ష్మి వాడ, ఇందిరా నగర్, కుర్షిత్ నగర్, నెహ్రూ చౌక్ వద్ద టూ టౌన్ ఇన్స్పెక్టర్ కె నాగరాజు ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అత్యధిక మొత్తంలో ప్రయాణికులను ఆటోలో నింపి ఆటోను నడుపుతున్న 12 ఆటోలను సీజ్ చేయడం జరిగిందని, వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని తెలియజేశారు. పట్టణంలో అత్యధిక మొత్తంలో ఒక ఆటోలో 11 మంది, 10 మంది తో, వాహనాలను ఆటోలను నడుపుతూ నిబంధనలను అతిక్రమిస్తున్న వారిపై చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటివరకు అధిక మొత్తంలో ప్రయాణికులతో వాహనాలు నడుపుతున్న ఐదు ఆటోలపై కేసుల నమోదు చేసినట్లు తెలిపారు. ముఖ్యంగా వాహన డ్రైవర్లకు, ఆటో డ్రైవర్లకు, జీప్ డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా ప్రమాదాలను అరికట్టడానికి ఈ నెలలో అరైవ్ అలైవ్ పేరుతో జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని, అదేవిధంగా ప్రత్యేక డ్రైవ్ లో నిబంధనల అతిక్రమించిన వాహనాలను సీజ్ చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మైనర్లకు వాహనాలు ఇవ్వవద్దని తల్లిదండ్రులకు సూచించారు.

# బొద్దింకలతో నిండిన గదిలో జాన్వీ బంధిఖానా



బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో క్షణం తీరిక లేకుండా ఉంది జాన్వీ కపూర్. ఈ యంగ్ బ్యూటీ నటించిన మిలీ ఎట్టకేలకు నవంబర్ 4న పెద్ద తెరపైకి వచ్చింది. పాజిటివ్ సమీక్షలతో మిలీ బాక్సాఫీస్ వద్ద బాగానే రాణించిందని ట్రేడ్ వెల్లడించింది. మత్తుకుట్టి జేవియర్ దర్శకత్వం వహించిన ఈ సర్వైవల్-థ్రిల్లర్ లో సన్నీ కౌశల్ - మనోజ్ పహ్వా కూడా ప్రధాన పాత్రలు పోషించారు. ఇది మలయాళ భాషా చిత్రం హెలెన్ కి రీమేక్. ఈ సినిమాని జాన్వీ తండ్రి బోనీకపూర్ స్వయంగా నిర్మించడం ఆసక్తికరం. పాపా బోనీ నిర్మాతగా మొదటి సహకారం జాన్వీకి చాలా ప్రత్యేకమైనది. తన స్పెషల్ సర్వైవల్ డ్రామాను ప్రచారం చేస్తూ తాజాగా జాన్వీ చెప్పిన ఓ సంగతి యువతరంలో హాట్ టాపిగ్గా మారింది. తాను బొద్దింకలతో నిండిన గదిలో ఎందుకు బంధించబడాలనుకుంటోందో జాన్వీ ఈ ఇంటర్వ్యూలో వివరించింది. ఒకవేళ బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితే లేదా మిలీ సినిమాలో లాగా ఫ్రీజర్ లో బంధించబడితే..? ఈ రెండిటిలో ఏది బెస్ట్.. మీరైతే ఏం చేస్తారు? మీ ఫీలింగ్ ఏంటీ? అంటూ హోస్ట్ జాన్వీ కపూర్ ని సరదాగా ప్రశ్నించారు. దానికి జాన్వీ ఆసక్తికర సమాధానం ఇచ్చింది. నేను ఫ్రీజర్ లోకి తిరిగి వెళ్లలేను. నేను బొద్దింకలతో నిండిన గదిలో బంధించబడితేనే బెటర్ అని చెప్పింది. ఫ్రీజర్లో ఉ ండటం చాలా కష్టంగా ఉందని కూడా జాన్వీ తెలిపింది. జాన్వీ కపూర్ మిలీ కథాంశం ఆసక్తికరం. ఒక ప్రముఖ ఫాస్ట్ ఫుడ్ ఫ్రాంచైజీలో వెయిటర్ గా పనిచేసి 48 గంటలకు పైగా ఫ్రీజర్ లో బంధించబడిన ఒక అమ్మాయి కథేమిటన్నది తెరపై చూపించారు.

# మరోసారి బోల్డ్ గా ఒంపుల్ని ప్రదర్శించిన ఇషా

టాప్ మోడల్ కం నటి ఇషా గుప్తా పరిచయం అవసరం లేదు. గ్లామర్ షో విషయంలో హద్దులు చెరిపేసి చెలరేగడం ఈ సీనియర్ బ్యూటీ ప్రత్యేకత. ఇన్ స్టా వేదికగా ఇషాగుప్తా ఎప్పటికప్పుడు చెలరేగి అందాలు ఆరబోస్తుంది. తాజాగా ఇషా షేర్ చేసిన బోల్డ్ ఫోటోషూట్ అంతర్జాలంలో దుమారం రేపుతోంది. ఇషాజీ మరోసారి తనదైన శైలిలో చెలరేగారు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో వజ్రంలా మెరుస్తోంది. ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రాప్డ్ స్లీవ్ లో గ్లామర్ ని ఆవిష్కరించిన తీరు కుర్రకారుకు మైండ్ బ్లాక్ చేస్తోంది. మోడల్ కం నటి పర్యావరణవేత్త అయిన ఈషా గుప్తా నటిగా ఇప్పటికే బాలీవుడ్ లో తనదైన ముద్ర వేసింది. తిరుగులేని ఎనర్జీతో స్టైల్ ఐకాన్ గా వెలుగులు విరజిమ్ముతోంది. తన స్టైల్ పై రెగ్యులర్ అప్ డేట్ లతో ఈషా ఇప్పటికే 13 మిలియన్లకు పైగా ఇన్ స్టాగ్రామ్ ఫాలోవర్ల ఫాలోవర్ లను సంపాదించింది. ఈషా గుప్తా నిరంతర ఫ్యాషన్ సెన్స్ పై నేటితరంలో డిబేట్లు సాగుతుంటాయంటే అర్థం చేసుకోవాలి. తాను ఎంచుకున్నది ఎత్నిక్ వేర్ అయినా... ఆరు గజాల పవిట కొంగుతో చీరలో అయినా.. అందమైన గౌనులో అయినా తన డ్రెస్సింగ్ సెన్స్ నుంచి కళు తిప్పుకోవడం అంత ఈజీ కాదు. ఈషా గుప్తా జెన్నీ ప్యాక్ మన్ ప్లాటినం గ్రే సీక్విన్డ్ గౌలో ఒంపులు రంగరించిన తీరుపై చర్చా సాగుతోంది. ఇషాజీ ఫ్యాషన్ ప్రపంచపు మహారాణి. రక రకాల ఫ్యాషన్ దుస్తులకు స్టైలింగ్ చేస్తూ మోడల్ గా అదరగొడుతుంటుంది. తన ఇన్ స్టాగ్రామ్ ఫోటోలలో ప్రయోగాలతో పాటు కాలానుగుణ వస్త్రధారణలతో తన ఆసక్తిని తరచుగా ప్రదర్శిస్తుంది. తళతళా



మెరిసే దుస్తులతో ప్రతిసారీ డ్రీమ్ గాళ్ ని తలపిస్తుంది. మెరిసే గౌనులో ఈషా మరోసారి కళ్ళు తిప్పుకోనివ్వని ట్రీటిచ్చింది. ఈసారి జెన్నీ ప్యాక్ మన్ రాక్ ల నుండి ప్లాటినం గ్రే గౌనును ఎంచుకుంది. ఆమె ఫ్లోర్-లాంగ్ గౌనులో త్రీక్వార్టర్ లెంగ్త్ డ్రెప్డ్ స్లీవ్ తో ఆకట్టుకుంది. స్ట్రెయిట్ హెయిర్ నిగనిగల అందాలతో మెరిపించింది ఇషా. ఇషా గుప్తా టాలీవుడ్ కి సుపరిచితం. కానీ ఇక్కడ నటించేందుకు ఎక్కువ ప్రాధాన్యతనివ్వలేదు. రామ్ చరణ్ వినయ విధేయ రామాలో హాట్ ఐటమ్ నంబర్ తో కట్టి పడేసినా ఆ తర్వాత కనిపించలేదు. 'జన్నత్' సినిమాతో బాలీవుడ్ లో లాంచ్ అయింది. ఆ తర్వాత అక్కడ బాగానే అవకాశాలు వస్తున్నాయి. కాలేజ్ డేస్ నుంచి సినిమాలంటే ఆసక్తి. దీంతో ఈషా మోడలింగ్ రంగంలోకి అడుగు పెట్టింది. ఆ తర్వాత ఎన్నో అందాల పోటీల్లో పాల్గొంది. ఫెమినా మిస్ ఇండియా పోటీల్లోనూ నెగ్గింది. చివరిగా బాలీవుడ్ లో నటిగా స్థిరపడింది. ప్రస్తుతం ప్రపంచ సుందరి పోటీలకు ఎంపికయ్యే మోడల్స్ కి ఇషా జీ శిక్షణను అందిస్తున్నారు. ఫెమీనా మిస్ ఇండియా జడ్జిగానూ ఇషా కు చాలా అనుభవం ఉంది. ఇటీవల బాబీ డియోల్ తో కలిసి 'ఆశ్రమ్ సీజన్ 2'లో ఈషా చివరిగా కనిపించింది. పలు భారీ చిత్రాలకు ఇషా గుప్తా సంతకాలు చేసింది. వాటి వివరాలు వెల్లడి కావాల్సి ఉంది.

# మల్లె చెండు ఒళ్లంతా చుట్టుకుని కలకలం రేపిన నటి

అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. కొత్తొక వింత పాతొక రోత! పాత సంవత్సరానికి భాయ్ చెప్పి కొత్త సంవత్సరానికి వెల్ కం చెప్పింది కన్నడ నటి రాగిణి ద్వివేది. ఉగాది ఫర్వదినాన్ని పురస్కరించుకుని ఇదిగో ఇలా కొత్తగా కొంగొత్తగా తనని తాను పరిచయం చేసుకుంది. గతాన్ని తలుచుకుని సమయాన్ని వృధా చేసేందుకు రాగిణి సిద్ధంగా లేదు. భవిష్యత్ గురించి మాత్రమే ఆలోచిస్తోంది. అందుకే రాగిణి ద్వివేది ఉగాది స్పెషల్ ఫోటోషూట్ తో అభిమానుల ముందుకు వచ్చింది. ఇదిగో ఇలా మల్లె చెండును ఒంటికి చుట్టుకుని, జెరీ అంచు బంగారు వర్ణం సిల్కు చీరలో దేవతా సుందరిలా మెరిసిపోతోంది. అలా పానుపుపై జేరబడి, మల్లెలను ముంజేతికి కట్టుకుని సువాసన పీలుస్తూ, అసలు రాగిణి ఇచ్చిన ఫోజ్‌లు కుర్రకారులో కలకలం రేపుతున్నాయి. పానుపుపై బంతిపూల దండల మధ్య రాగిణి రసరమ్యంగా మెరిసిపోతోంది. ఒక కొత్త సంవత్సరం, ఒక కొత్త అధ్యాయం – దానిని ఆశ – దృఢ సంకల్పంతో స్వీకరించండి! ప్రతి సూర్యోదయం ఒక కొత్త అవకాశాన్ని తెస్తుంది – దీనిని అద్భుత ప్రారంభంగా చేసుకోండి!

## అమృత్ తెలంగాణ సినిమా వార్తలు

# మళయాళ భామ 'కుమారి'గా వస్తుంది..!



మళయాళంలో తన నటతో మెప్పిస్తూ వస్తున్న ఐశ్వర్య లక్ష్మి ఈమధ్య తమిళ సినిమాల్లో కూడా సందడి చేస్తుంది. తెలుగులో గాడ్సే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైంది ఐశ్వర్య లక్ష్మి. రీసెంట్ గా పొన్నియిన్ సెల్వన్ 1 సినిమాతో కూడా అమ్మడు ఆకట్టుకుంది. సినిమాలో తన పోర్షన్ వరకు అదరగొట్టేసింది ఐశ్వర్య. సినిమాలే కాదు ఓటీటీ వెబ్ సీరీస్ లతో కూడా ఆడియన్స్ ని అలరిస్తుంది అమ్మడు. ఇటీవలే అమ్ము అంటూ ఓ తెలుగు వెబ్ సీరీస్ తో వచ్చిన ఐశ్వర్య లక్ష్మి ఆ సినిమాతో ప్రశంసలు అందుకుంది. ఆ మూవీ తర్వాత కొద్దిపాటి గ్యాప్ తోనే మరో మూవీతో వస్తుంది ఐశ్వర్య. ఈసారి కుమారి అంటూ ఒక మైథలాజికల్ ఫాంటసీ మూవీతో వస్తుంది. ఈ మూవీని నిర్మల్ సహదేవ్ డైరెక్ట్ చేశారు. నెట్ ఫ్లిక్స్ లో ఈ సినిమా నవంబర్ 18 శుక్రవారం రిలీజ్ అవుతుంది. అమ్ము సినిమాతో ఒక ఇంప్యాక్ట్ క్రియేట్ చేసిన ఐశ్వర్య లక్ష్మి కుమారితో కూడా అలరిస్తుందని అంటున్నారు. ఇప్పటికే నెట్ ఫ్లిక్స్ లో వస్తున్న కుమారి మూవీ టీజర్ ట్రైలర్ ఈ సీరీస్ పై ఆసక్తి కలిగించాయి. థియేటర్ లోనే వస్తేనే కాదు తమకు నచ్చిన కంటెంట్ ఎక్కడ రిలీజైనా సరే చూసేస్తున్నారు ప్రేక్షకులు. ముఖ్యంగా సినిమా టికెట్ల రేట్లు పెరగడం.. అంత ఖర్చు పెట్టి సినిమా చూసినా నిరాశపరచడం లాంటి కారణాల వల్ల థియేటర్ లో సినిమాలు చూసేందుకు ఆసక్తి చూపట్లేదు. అందుకే ఓటీటీలకు ఎక్కువ డిమాండ్ పెరిగింది.భాషతో సంబంధం లేకుండా ఓటీటీ లో వెరైటీ కంటెంట్ ఉంటే చాలు ప్రేక్షకులు విరగబడి చూసేస్తున్నారు. వెండితెర మీద అద్భుతాలు చేయాలని అనుకున్న ఔత్సాహిక కళాకారులకు కూడా ఈ ఓటీటీల్లో మంచి అవకాశాలు వస్తున్నాయి. అందుకే ఈమధ్య ఓటీటీల్లో మంచి మంచి కంటెంట్ సినిమాలు వస్తున్నాయి. తెలుగులోనే కాదు ఇతర భాషల సినిమాలు వెబ్ సీరీస్ లు కూడా మన ప్రేక్షకులు చూస్తున్నారు.

Printed, Published and Owned by SIGIDI AMRUTH.D.NO: 184C. OLD HOUSING BOARD COLONY -504309,
ADILABAD DISTRICT, TELANGANA. CELL : 9849973404. E-Mail- singidiamruth404@gmail.com